నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
18వ వసంతంలోకి.. www.suryaa.com

EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4 PM
www.suryaa.com
బుధవారం
11-06-2025
పేజీలు: 02

## భారీగా పెరిగిన గిల్ సాలరీ

మే 24, 2025న భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, ఇంగ్లాండ్ పర్యటన కోసం 18 మంది సభ్యులతో కూడిన టెస్ట్ జట్టును ప్రకటించింది. సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత జట్టును నడిపించనున్న 37వ ఆటగాడిగా గిల్ చరిత్రకెక్కనున్నాడు. అతి పిన్న వయసులో ఈ ఘనత సాధించిన ఐదో భారత కెప్టెన్‌గా కూడా రికార్డు సృష్టించాడు. ఇప్పటివరకు 32 టెస్టు మ్యాచ్‌లు ఆడిన గిల్.. 35.05 సగటుతో 5 సెంచరీలు, 7 అర్ధసెంచరీలతో సహా 1893 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ కు, కొన్ని టీ20 మ్యా చ్‌లలో భారత జట్టుకు నాయకత్వం వహించిన అనుభవం గిల్‌కు ఉంది. అతని ప్రశాంత మైన, వ్యూహా త్మక నాయ కత్వ లక్షణాలు.

# టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్



ఇంగ్లండ్‌తో జరిగే టెస్టు సిరీస్ కోసం టీమిండియాను ఎంపిక చేశారు. భారత జట్టు కొత్త టెస్టు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను నియమించారు. వికెట్ కీపర్ రిషబ్ పంత్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. రోహిత్ శర్మ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో కొత్త కెప్టెన్ ఎంపిక అనివార్యమైంది. ఊహించినట్టే శుభ్‌మన్‌కు టెస్టు సారథ్య బాధ్యతలను అప్పగించారు. ఐపిఎల్‌లో అసాధారణ బ్యాటింగ్‌తో అదరగొడుతున్న సాయి సుదర్శన్‌కు జట్టులో చోటు దక్కింది. యువ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ కూడా కెరీర్‌లో తొలిసారి టెస్టు టీమ్‌కు ఎంపికయ్యాడు. శనివారం ముంబైలో భారత క్రికెట్ బోర్డు (బిసిసిఐ) ప్రధాన కార్యాలయంలో జరిగిన సెలెక్షన్ కమిటీ సమావేశంలో కెప్టెన్‌తో పాటు టెస్టు జట్టును ప్రకటించారు. ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా ఐదు టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. జూన్ 20 నుంచి సిరీస్ ఆరంభమవుతోంది. ఈ సిరీస్‌లో పాల్గొనే 18 మందితో కూడిన జట్టును సెలెక్టర్లు ఎంపిక చేశారు. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లితో సహా రవిచంద్రన్ అశ్విన్‌లు టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో వారి స్థానాల్లో కొత్త ఆటగాళ్లను ఎంపిక చేయక తప్పలేదు. దేశవాళీ క్రికెట్‌లో అసాధారణ ఆటతో అలరిస్తున్న కరుణ్ నాయర్‌కు 8 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టెస్టు జట్టులోకి చోటు దక్కింది. రోహిత్ వారసుడిగా శుభ్‌మన్ ఎంపిక చేస్తారని కొన్ని రోజులుగా జాతీయ, సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనికి తగినట్టుగానే సెలెక్టర్లు శుభ్‌మన్‌కే టెస్టు సారథ్య బాధ్యతలను అప్పగించింది. అతనికి డిప్యూటీగా రిషబ్‌ను ఎంపిక చేశారు.

ఈశ్వరన్, సుదర్శన్‌లకు స్థానం దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్న తమిళనాడు బ్యాటర్ అభిమన్యు ఈశ్వరన్‌కు టీమిండియాలో స్థానం దక్కింది. రంజీతో పాటు పలు దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్‌లలో ఈశ్వరన్ అద్భుత బ్యాటింగ్‌తో అలరిస్తున్నాడు. దీంతో అతనికి టెస్టు టీమ్‌లో చోటు లభించింది. ఇక ఐపిఎల్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగి పోతున్న యువ సంచలనం సాయి సుదర్శన్‌కు కూడా టెస్టు టీమ్‌లోకి పిలుపు వచ్చింది. ఊహించినట్టే సాయికి సెలెక్టర్లు చోటు కల్పించారు. యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ కూడా జట్టులో స్థానాన్ని కాపాడుకున్నాడు. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి కూడా జట్టులో స్థానం సంపాదించాడు. ఐపిఎల్‌తో పాటు డొమెస్టిక్ క్రికెట్‌లో మెరుపులు మెరిపించిన స్టార్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్‌కు మరోసారి టీమిండియా చోటు దక్కింది. ఐపిఎల్‌లో వరుస వైఫల్యాలు చవిచూసిన సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమికి జట్టులో స్థానం లభించలేదు. హైదరాబాదీ స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. యువ సంచలనం అర్ష్‌దీప్ సింగ్ తొలిసారి టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఐపిఎల్‌తో అర్ష్‌దీప్ నిలకడైన బౌలింగ్‌తో పంజాబ్‌కు నాకౌట్ బెర్త్ సాధించి పెట్టాడు. దీంతో అతనికి కూడా జట్టులో స్థానం లభించింది. ఆకాశ్‌దీప్, వాషింగ్టన్, బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్‌లకు కూడా టెస్టు టీమ్‌లో బెర్త్ దక్కింది. సీనియర్ ఆటగాళ్లు కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజాలకు కూడా స్థానం కల్పించారు.

## వైస్ కెప్టెన్‌గా రిషబ్ పంత్

భారత టెస్టు క్రికెట్ లో నూతన శకం షురూ అయ్యిందని చెప్పవచ్చు. సుదీర్ఘ ఫార్మాట్ లో రోహిత్ శర్మ, వారసుడిగా యువ ఆటగాడు శుభ్ మన్ గిల్ ను బీసీసీఐ శనివారం ఎంపిక్ చేసింది. అందరూ ముందుగానే ఊహించినట్లుగానే టెస్ట్ జట్టు కెప్టెన్సీ పగ్గాలను గిల్ చేతిలో పెట్టింది. ఈ మేరకు వచ్చే నెలలో ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. సారథిగా శుభ్ మన్ గిల్, వైస్ కెప్టెన్ గా రిషబ్ పంత్ ను సెలక్ట్ చేసింది. మొత్తం 18 మంది ఆటగాళ్లతో జట్టును ప్రకటించింది బీసీసీఐ. జూన్ 20 నుంచి ఇంగ్లండ్ తో 5 టెస్టుల సిరీస్ జరగనున్న సంగతి తెలిసిందే. కాగా గిల్ టీం ఇండియాకు 37వ టెస్ట్ కెప్టెన్ కానున్నాడు. 25 ఏళ్ల గిల్ టీం ఇండియాకు 5వ అతి పిన్న వయస్కుడైన టెస్ట్ కెప్టెన్. ఇంగ్లాండ్ గడ్డపై బ్యాట్‌తోనే కాకుండా కెప్టెన్సీలోనూ బాగా రాణించడం ఇప్పుడు గిల్ ఎదుర్కొనే కఠినమైన సవాలు. అర్ష్‌దీప్ సింగ్ తొలిసారి టెస్ట్ జట్టులోకి ఎంపికయ్యాడు. శార్దుల్ ఠాకూర్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనలో అద్భుతంగా రాణించిన ఓపెనర్ యశస్వి జైస్వాల్, ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి తమ స్థానాన్ని నిలుపుకోగలిగారు.

సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ కూడా జట్టులో ఉన్నారు. IPL 2025లో గుజరాత్ టైటాన్స్ తరపున అద్భుతమైన బ్యాటింగ్ చేసినందుకు సుదర్శన్ కు బహుమతి లభించింది. కరుణ్ నాయర్ 8 సంవత్సరాల తర్వాత టీమ్ ఇండియాలోకి తిరిగి వచ్చాడు.








## గంభీర్ స్కెచ్ మాములుగా లేదుగా?

భారత క్రికెట్ నియంత్రణ మండలి శనివారం ఇంగ్లాండ్ పర్యటనకు భారత జట్టును ప్రకటించింది. రోహిత్ శర్మ తర్వాత, శుభ్‌మాన్ గిల్‌ను టీమ్ ఇండియా టెస్ట్ కెప్టెన్‌గా నియమించారు. కాగా, రిషబ్ పంత్ జట్టుకు వైస్ కెప్టెన్. శుభ్‌మాన్ గిల్‌ను భారత జట్టు కెప్టెన్‌గా చేయడానికి కారణం ఏమిటి? బీసీసీఐ ఈ కీలుగు అడుగు ఎందుకు తీసుకుంది? ఈ మూడు కారణాల వల్ల బీసీసీఐ మర్మం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. జట్టుకు కెప్టెన్సీ వహించడానికి శుభ్‌మాన్ గిల్ సరైన ఎంపిక అని స్పష్టంగా చూపించే 3 ప్రధాన కారణాలను ఇక్కడ తెలుసుకుందాం..

**విరాట్ కోహ్లీ స్థానాన్ని భర్తీ చేసేందుకు..**

- ఇంగ్లాండ్ సిరీస్ నుంచి శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించనున్నాడు. శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా ఉండటమే కాకుండా, జట్టులో విరాట్ కోహ్లీ స్థానంలో కీలక బాధ్యతలు తీసుకోనున్నాడు. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ ఓపెనింగ్ జోడీగా ఆడటానికి వస్తే, శుభ్‌మాన్ గిల్ నంబర్-4 స్థానంలో బ్యాటింగ్ చేయడం కనిపిస్తుంది. గత కొన్ని సిరీస్‌ల నుంచి అతను టీమ్ ఇండియా తరపున పరుగులు చేస్తున్నాడు. ప్రస్తుతం ఫామ్‌లో ఉన్నాడు. అతను టీం ఇండియాలో కింగ్ కోహ్లీ స్థానాన్ని భర్తీ చేయగలడు.

**శుభ్‌మాన్ గిల్ చాలా కాలం కెప్టెన్‌గా ఉండగలడు..**

- ఓపెనర్ శుభ్‌మాన్ గిల్ వయసు ప్రస్తుతం 25 సంవత్సరాలు. ఇటువంటి పరిస్థితిలో, అతను చాలా కాలం జట్టు కెప్టెన్‌గా ఉండగలడు. శుభ్‌మాన్ గిల్ భారత జట్టు టెస్ట్ కెప్టెన్‌గా ఉండటమే కాకుండా, పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో టీమ్ ఇండియా వైస్ కెప్టెన్‌గా కూడా ఉన్నాడు. గిల్‌ను కెప్టెన్‌గా ఎంచుకోవడానికి ఇది కూడా ఒక పెద్ద కారణం. మహేంద్ర సింగ్ ధోని తర్వాత విరాట్ కోహ్లీ, కోహ్లీ తర్వాత రోహిత్ శర్మ కెప్టెన్సీ కాలాలు ఒకదానికొకటి తక్కువగా ఉన్నాయి. కానీ, యువ గిల్‌ను కెప్టెన్‌గా చేయడం ద్వారా, టీమ్ ఇండియా ఎక్కువ కాలం కెప్టెన్సీ ప్రశ్నతో ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు.

**శుభ్‌మాన్ గిల్ కొత్త కోచ్‌తో మంచి అనుబంధం..**

- గౌతమ్ గంభీర్ టీం ఇండియా హెడ్ కోచ్‌గా నియమితుడైన తర్వాత , రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో ఆయనకు విభేదాలు వచ్చాయని అనేక వార్తలు వచ్చాయి. అయితే, దీనికి సంబంధించి ఎటువంటి అధికారిక ప్రకటన ఎప్పుడూ విడుదల కాలేదు. కానీ, స్టార్ ఆటగాళ్లు, ప్రధాన కోచ్ మధ్య సమన్వయం లోపించిందని వార్తలు కూడా వచ్చాయి. కానీ, ఇప్పుడు యువ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ చేతిలో కెప్టెన్సీ ఉండటంతో, కొత్త కోచ్‌తో అతని సమన్వయం మెరుగ్గా ఉంటుంది.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



# కేకపుట్టించిన కావ్య థాపర్

కావ్య థాపర్.. మోడల్ గా కెరీర్ ప్రారంభించిన ఈ చిన్నది. కావ్య ప్రధానంగా తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో నటిస్తుంది. 2013లో "తత్కాల్" అనే హిందీ లఘు చిత్రంతో తన కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత పతంజలి, మేక్‌మైట్రిప్, కోహినూర్ వంటి పలు ప్రకటనల్లో నటించింది.2018లో "ఈ మాయ పేరేమిటో" చిత్రంతో తెలుగు సినిమా రంగంలో అడుగుపెట్టింది, ఇది ఆమె తొలి తెలుగు చిత్రం. ఆతర్వాత 2019లో "మార్కెట్ రాజా MBBS" అనే తమిళ చిత్రంతో తమిళ సినిమా రంగంలోకి ప్రవేశించింది. వీటితోపాటు 2022లో "మిడిల్ క్లాస్ లవ్" చిత్రంతో హిందీ సినిమాల్లో అడుగుపెట్టింది."ఏక్ మినీ కథ" (2021), "పిచ్చైక్కారన్ 2" (2023), "ఈగల్" (2024), "విశ్వం" (2024) సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. "ఈగల్" ఆమె అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇటీవల రామ్ పోతినేని హీరోగా నటించిన డబుల్ ఇస్మార్ట్ సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా కావ్య థాపర్ కు సక్సెస్ అందించలేదు. అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ ఈ చిన్నదానికి సాలిడ్ హిట్ మాత్రం దక్కడం లేదు. డబుల్ ఇస్మార్ట్ సినిమా తర్వాత కావ్యకు అనుకున్నంతగా ఆఫర్స్ రావడం లేదు.



## 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా

# ఇండియా

## షాక్ అవుతున్న అగ్ర రాజ్యాలు

భారతదేశం ఇప్పుడు ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. జపాన్‌ను దాటి ఈ స్థాయికి చేరిందని నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం శనివారం ప్రకటించారు. నీతి ఆయోగ్ 10వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానంతరం మాట్లాడిన సుబ్రహ్మణ్యం, ప్రస్తుతం గ్లోబల్ పరిస్థితులు భారతదేశానికి అనుకూలంగా ఉన్నాయని అన్నారు. ‘‘ఇప్పటికే మనం నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారినట్టే కాకుండా, మన ఆర్థిక వ్యవస్థ విలువ 4 ట్రిలియన్ డాలర్లు,’’ అని ఆయన పేర్కొన్నారు. ఐఎంఎఫ్ (అంతర్జాతీయ ద్రవ్య నిధి) డేటాను ఉదహరిస్తూ , ‘‘ఈ రోజు భారతదేశ ఆర్థిక వ్యవస్థ జపాన్ కంటే పెద్దది,’’ అని సుబ్రహ్మణ్యం చెప్పారు. భారతదేశం ఆర్థిక ప్రగతిలో దూసుకుపోతుంది. ప్రస్తుతం ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం... తాజా మరో మెట్టు పైకి ఎక్కింది. జపాన్‌ను అధిగమించి భారతదేశం ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఈ మేరకు నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం వివరాలు వెల్లడించారు. ఐఎంఎఫ్ డేటాను ఉటంకిస్తూ ఆయన ఈ ప్రకటన చేశారు. నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశం తర్వాత బీవీఆర్ సుబ్రహ్మణ్యం విలేకరులతో మాట్లాడుతూ... మొత్తం భౌగోళిక రాజకీయ, ఆర్థిక వాతావరణం భారతదేశానికి అనుకూలంగా ఉందని అన్నారు. ‘‘నేను మాట్లాడే నాటికి మనం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. నేను మాట్లాడే నాటికి మనది 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ. ఇది నా డేటా కాదు. ఇది IMF డేటా. ఇప్పుడు భారతదేశం జపాన్ కంటే పెద్దది(ఆర్థిక పరంగా)’’ అని అన్నారు. ప్రస్తుతం భారత్ కన్నా అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే భారత్ కంటే పెద్ద ఆర్థిక వ్యవస్థలుగా ఉన్నాయని బీవీఆర్ సుబ్రహ్మణ్యం అన్నారు. ప్రస్తుతం మనం అవలంబిస్తున్న ప్రణాళికలు, ఆలోచనలకు కట్టుబడి ఉంటే.. రాబోయే రెండున్నర నుంచి మూడేళ్లలో జర్మనీని అధిగమించి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు భారతదేశం సిద్ధంగా ఉందని కూడా ధీమా వ్యక్తం చేశారు. 2025లో భారతదేశం ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని... దేశ నామమాత్రపు జీడీపీ $4,187.017 బిలియన్లకు పెరిగి జపాన్ జీడీపీ అధిగమించగలదని ఐఎంఎఫ్ ఈ నెల ప్రారంభంలో వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్ నివేదికలో పేర్కొంది. ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారతదేశం కొనసాగుతోంది. ఆ నివేదిక ప్రకారం.. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది . రాబోయే రెండేళ్లలో 6 శాతానికి పైగా వృద్ధిని నమోదు చేయగల ఏకైక దేశంగా ఇది కొనసాగుతోంది. ఈ అధిక వృద్ధి రేటు కారణంగా 2028లో భారతదేశ జీడీపీ $5,584.476 బిలియన్లకు పెరుగుతుంది. తద్వారా జర్మనీని అధిగమించి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు అవకాశం ఉంటుంది. మరోవైపు ఐఎంఎఫ్ 2025లో జర్మనీకి సున్నా వృద్ధి రేటును అంచనా వేసింది. 2026లో 0.9 శాతం వృద్ధిని ఉంటుందని... జర్మనీ జీడీపీ 2028లో $5,251.928 బిలియన్లుగా అంచనా వేయబడింది. ఇక, జపాన్ ప్రపంచ వాణిజ్య యుద్ధం వల్ల తీవ్రంగా దెబ్బతింటుందని... 2025, 2026 సంవత్సరాల్లో దాని వృద్ధి 0.6 శాతం వద్ద స్తబ్దుగా ఉంటుందని అంచనా వేసింది. మరోవైపు ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా జీడీపీ 2025కి $30,507.217 బిలియన్లుగా అంచనా వేయబడింది. అయితే రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనా GDP $19,231.705 బిలియన్లుగా ఉంది.

## షావోమీ ఫస్ట్ ఎలక్ట్రిక్

# SUV ఫీచర్లు కేక

చైనీస్ కార్ల తయారీ సంస్థ షావోమీ తన ఎలక్ట్రిక్ SUV 'షావోమీ YU7'ని ఆవిష్కరించింది. గతేడాది చివర్లో గ్లోబల్ మార్కెట్లో తొలిసారిగా 'SU7 సెడాన్' ప్రవేశపెట్టిన తర్వాత కంపెనీ నుంచి వచ్చిన రెండవ ఎలక్ట్రిక్ కారు ఇది. ఇది కంపెనీ స్వదేశీ మార్కెట్ అయిన చైనాలో మూడు పవర్‌ట్రెయిన్ ఎంపికలతో విడుదల కానుంది. ఈ కారు CLTC సైకిల్‌లో 800 కిలోమీటర్ల కంటే ఎక్కువ రేంజ్‌ను అందిస్తుంది. కంపెనీ నుంచి వచ్చిన ఈ మొదటి ఎలక్ట్రిక్ SUV పవర్‌ట్రెయిన్‌పై పూర్తి వివరాలు వెల్లడయ్యాయి. ఆ వివరాలు మీకోసం.ఈ కొత్త 'షావోమీ YU7'ను కంపెనీ స్టాండర్డ్, ప్రో, మాక్స్ సహా మూడు వేరియంట్లలో పరిచయం చేస్తుంది. కంపెనీ ఎలక్ట్రిక్ 'సెడాన్ SU7' లాగానే దీని బేస్ మోడల్ రియర్-వీల్ డ్రైవ్‌తో వస్తుంది. దీని ప్రో, మాక్స్ వేరియంట్లు ఆల్-వీల్ డ్రైవ్‌తో స్టాండర్డ్‌గా వస్తాయి. దీంతోపాటు ఈ 'షావోమీ YU7' స్టాండర్డ్‌గా 96.3 kWh బ్యాటరీని ఉపయోగిస్తుంది.ఈ బ్యాటరీ రియర్-మౌంటెడ్ ఎలక్ట్రిక్ మోటారుతో వస్తుంది. ఇది గరిష్ఠంగా 315 bhp శక్తిని, 528 Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. షావోమీ స్టాండర్డ్ YU7 835 కిలోమీటర్ల వరకు CLTC రేంజ్‌ను అందిస్తుందని, ఇది గరిష్ఠంగా 240 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదని కంపెనీ చెబుతోంది. ఈ కారు కేవలం 5.9 సెకన్లలోనే గంటకు 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదని పేర్కొంది.

**లోవర్ రేంజ్‌తో మిడ్ వేరియంట్ ప్రో:** దీని ప్రో వేరియంట్ గురించి మాట్లాడుకుంటే ఇది డ్యూయల్-మోటార్ పవర్‌ట్రెయిన్ సెటప్‌ను కలిగి ఉంది. అయినప్పటికీ దీని స్టాండర్డ్ బ్యాటరీ ప్యాక్‌ను అలాగే ఉంచారు. ఈ వేరియంట్ ఫ్రంట్ యాక్సిల్‌పై అమర్చిన అదనపు ఎలక్ట్రిక్ మోటారు 489bhp పవర్, 690Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని వలన కారు 4.3 సెకన్లలో 0-100kmph వేగాన్ని అందుకుంటుంది. అయినప్పటికీ దీని టాప్ స్పీడ్ 240kmphగా ఉంటుంది. కానీ కంపెనీ దీని రేంజ్ 770 కిలోమీటర్లు అని పేర్కొంది.

**బిగ్ బ్యాటరీతో టాప్-స్పెక్ మాక్స్ వేరియంట్:** కంపెనీ దీని టాప్-స్పెక్ వేరియంట్ మాక్స్‌లో పెద్ద 101.7 kWh బ్యాటరీని ఇన్‌స్టాల్ చేసింది. ఇది అప్‌గ్రేడ్ చేసిన డ్యూయల్-మోటార్ ఆల్-వీల్ డ్రైవ్ పవర్‌ట్రెయిన్‌కు శక్తినిస్తుంది. ఈ సెటప్ 681 bhp పవర్, 866 Nm పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మాక్స్ వేరియంట్ దాదాపు 3.2 సెకన్లలో 100 కి.మీ./గం. వేగాన్ని అందుకోగలదు. దీని టాప్ స్పీడ్ గంటకు 253 కిలోమీటర్లు. దీనిలో పెద్ద బ్యాటరీ ఉన్నప్పటికీ ఈ మాక్స్ వేరియంట్ 760 కిలోమీటర్ల రేంజ్‌ను అందిస్తుంది.

**షావోమీ YU7 ఛార్జింగ్ స్పీడ్:** ఈ ఎలక్ట్రిక్ కారు ఛార్జింగ్ గురించి చెప్పాలంటే 'షావోమీ YU7'లో 800V ఆర్కిటెక్చర్‌ను ఉపయోగించారు. ఇది 5.2C వరకు గరిష్ఠ ఛార్జింగ్ రేటుకు మద్దతు ఇస్తుంది. అంటే పీక్ ఛార్జింగ్ రేటుతో దీని బ్యాటరీని 12 నిమిషాల కంటే తక్కువ సమయంలో 10 నుంచి 80 శాతం వరకు ఛార్జ్ చేయొచ్చు. అయితే 15 నిమిషాల ఛార్జ్‌తో ఈ కారు 620 కిలోమీటర్ల రేంజ్‌ను ఇస్తుంది.

